తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
శనివారం
31 జనవరి 2026
పేజీలు : 8

## సమ్మక్క-సారలమ్మ తల్లుల ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలి

### పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణరావు



**పెద్దపల్లి,జనవరి 30(జనంసాక్షి) :** పెద్దపల్లి మండలం, హన్మంతునిపేట గ్రామాల్లో శుక్రవారం సమ్మక్క,సారలమ్మల జాతర మహోత్సవం సందర్బంగా గద్దెలపై కొలువు తీరిన వనదేవతలకు మొక్కలను చెల్లించుకున్న అనంతరం స్థానిక నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు.అనంతరం అక్కడే కొలువై ఉన్న గోవిందరాజు,పడిగిద్ద రాజును ఎమ్మెల్యే విజయరమణ రావు దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ముందుగా పెద్దపల్లి మండలం, హన్మంతునిపేట గ్రామంలో అమ్మవార్లకు నిలువెత్తు బంగారాన్ని సమర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇచ్చిన హామీ మేరకు పెద్దపల్లి నియోజకవర్గంలోని నీరుకుల్లా,కొలనూరు, మిరజాంపేట, హన్మంతునిపేట నారాయణపూర్, తుర్కల మద్దికుంట,పెద్దరాతపల్లి,పలు గ్రామాల్లో సమ్మక్క సారలమ్మ జాతరకు వచ్చే భక్తుల సౌకర్యార్థం నూతనంగా దాదాపు 8 కోట్ల పై చిలుకు రూపాయల నిధులతో తారు రోడ్లు నిర్మాణం పూర్తి చేయడం జరిగింది అని అన్నారు. ఇచ్చిన మాట నెరవేర్చడమే తప్పా మాట తప్పేది లేదని స్పష్టం చేశారు. సమ్మక్క సారలమ్మ జాతరకు విచ్చేసే భక్తులకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఆయా గ్రామాలలో అధికారులు మరియు జాతర కమిటీ సభ్యులు మెరుగైన సౌకర్యాలు కల్పించారని అభినందించారు.అలాగే ఆ అమ్మవార్ల ఆశీస్సులతో పెద్దపల్లి నియోజకవర్గం ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని పాడి పంటలతో రైతులందరూ ఆనందంగా ఉండాలని అమ్మవర్లను వేడుకోవడం జరిగిందాని అన్నారు.ఈ కార్యక్రమంలో పలు గ్రామాల సర్పంచ్ లు, ఉపసర్పంచ్ లు,ప్రజాప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,యూత్ కాంగ్రెస్ నాయకులు,యువకులు,గ్రామస్తులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలు

○ శ్రీ వేణుగోపాలస్వామి దేవాలయంలో స్వచ్ఛభారత్

○ పెద్ద ఎత్తున పాల్గొన్న ఆర్యవైశ్యులు

**సుల్తానాబాద్,జనవరి 30(జనంసాక్షి) :** పట్టణంలోని ఆర్యవైశ్య భవన్ వద్ద శుక్రవారం జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భం గా మాహత్మ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించడం జరిగింది , స్వాతంత్రం తీసుకు వచ్చిన మహాత్మా గాంధీ సేవలను ఆర్యవైశ్య సంఘం నాయకులు కొనియాడారు. అనంతరం శ్రీ వేణుగోపాలస్వామి దేవాలయం ఆవరణ లో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. చెత్తాచెదారాన్ని తొలగించి పరిసరాలు శుభ్రపరచడం జరిగింది, పట్టణ ఆర్యవైశ్య సంఘం, వాసవి వనిత క్లబ్, వాసవి క్లబ్ ల ఆధ్వర్యంలో సంయుక్తంగా ఈ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమం లో పట్టణ ఆర్యవైశ్య సంఘం గౌరవ అధ్యక్షులు కొమురవెల్లి రామ్మూర్తి,వాసవి మాత దేవాలయం చైర్మన్ చకిలం మారుతి, శివాలయం చైర్మన్ అల్లంకి సత్యనారాయణ,పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కొమురవెల్లి భాస్కర్, ప్రధాన కార్యదర్శి తొడుపునూరి రాజేందర్ ప్రసాద్, కోశాధికారి కొమురవెల్లి (కేబి) శ్రీనివాస్, వాసవి క్లబ్ జోన్ చైర్మన్ అల్లంకి హరీష్ ,సామాజిక సేవకులు నార్ల శ్రీనివాస్,వాసవి వనిత మహిళా క్లబ్ అధ్యక్షురాలు ఎల్లంకి విజయ, ప్రధాన కార్యదర్శి నార్ల మాధవి, కోశాధికారి కొమురవెల్లి చంద్రకళ , వాసవి క్లబ్ అధ్యక్షులు రామిడి రవీందర్, ప్రధాన కార్యదర్శి సముద్రాల శ్రావణ్ కుమార్,కోశాధికారి పుల్లూరి రమేష్,పట్టణ ఆర్యవైశ్య సంఘం మహిళా అధ్యక్షురాలు బాదం వాని, క్యాషియర్ కొమురవెల్లి చంద్రకళ, సుల్తానాబాద్ పట్టణ అవోపా అధ్యక్షులు కొమురవెల్లి కాశీపతి, క్యాషియర్ కొమురవెల్లి శ్రీనివాస్,ఆర్యవైశ్య సంఘం నాయకులు పల్ల సురేష్,పల్ల అశోక్, కాసం భూమన్న, రామిడి శ్రీనివాస్,అల్లంకి అరుణ్ కుమార్,సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.అంతకు ముందు వాసవి మాత దేవాలయం లో ప్రత్యేక పూజలు చేయడం జరిగింది,పూజారి వల్ల కొండ మహేష్ తీర్థ ప్రసాదాలు అందజేశారు.





## ఈసాలతక్కళ్లపల్లి సమ్మక్క..సారలమ్మ జాతరను సందర్శించిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్..

**గోదావరిఖని, జనంసాక్షి:** రామగుండం నియోజకవర్గం శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ శుక్రవారం పాలకుర్తి మండలం ఈసాల తక్కలపల్లి గ్రామంలో నిర్వహించిన సమ్మక్క సారలమ్మ గద్దెల జాతరలో పాల్గొని అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో కలసి జాతర ఏర్పాట్లను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో భక్తులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

## ప్రజలు సుభిక్షంగా ఉండాలి : ఎమ్మెల్యే విజయ రమణారావు

**సుల్తానాబాద్,జనవరి 30(జనంసాక్షి) :** పెద్దపల్లి నియోజకవర్గం ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని అమ్మవార్లను వేడుకున్నట్టు పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు.సుల్తానాబాద్ మండలం గర్రెపల్లి, నీరుకుల్ల,తొగర్రాయి గ్రామాల్లోని శ్రీ సమ్మక్క సారలమ్మ జాతరలను సందర్శించి అమ్మవార్లకు మొక్కులు చెల్లించుకున్నారు. ముందుగా నీరుకుల్ల, గ్రామం లో అమ్మవార్లకు నిలువెత్తు బంగారాన్ని సమర్పించారు.అనంతరం ఎమ్మెల్యే విజయ రమణారావు మీడియాతో మాట్లాడుతూ, రైతులు,అన్ని వర్గాల ప్రజలు పాడిపంటలతో, సుఖ సంతోషాలతో విరజిల్లుతూ జీవించాలని అన్నారు.ఆయా గ్రామాలలో అధికార యంత్రాంగం భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. రూ 1 కోటి వ్యయంతో నీరుకుల్ల జాతర వరకు తారు రోడ్డు నిర్మించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, దన్నాయక్ దామోదర్ రావు కల్లేపల్లి జానీ శ్రీగి రి శ్రీనివాస్,,పడాల అజయ్, తొగర్రాయి సర్పంచ్,చిలుక స్రవంతి సతీష్, సాయిరి మహేందర్,జూపెల్లి తిర్మల్ రావు,రమేష్,సర్పంచ్ కాంపల్లి సతీష్, సమ్మక్క సారలమ్మ జాతర చైర్మన్ పొన్నం చంద్రయ్య గౌడ్,ఉప సర్పంచ్ దాసరి సతీష్, పలువురు కాంగ్రెస్ పార్టీ లీడర్లు,జాతర కమిటీల చైర్మన్లు, సర్పంచులు, అధికారులు పాల్గొన్నారు.



# రాయికల్ రూరల్ మండల స్థాయి సీ. ఎం.కప్ క్రీడల ప్రారంభం



**జనం సాక్షి రాయికల్ :**శుక్రవారం అల్లీపూర్ గ్రామంలో రాయికల్ రూరల్ మండల స్థాయి సి.ఏం.కప్ క్రీడలను ఎంపీడీవో చిరంజీవి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో చిరంజీవి మాట్లాడుతూ.. సి. ఎం.కప్ క్రీడల్లో పాల్గొనే క్రీడాకారులు మంచి ప్రతిభ కనబరిచి మనమండలం జిల్లా స్థాయిలో బహుమతులు సాధించి రాష్ట్ర స్టే లో పాల్గొనాలని అన్నారు. మరియు ఎంపీ ఓ సుష్మ మాట్లాడుతూ.. క్రీడల ద్వారా మానసికోల్లసం శారీరక దృఢత్వం పెంపొందిందని అన్నారు. అల్లీపూర్ గ్రామ సర్పంచ్ గౌతమి వెంకటేష్ మాట్లాడుతూ..క్రీడాలు ఆడడం ద్వారా విద్యార్థులు అన్ని రంగాల్లో ముందంజలో ఉంటారని అన్నారు. వాలీ బాల్,కబడ్డీ, ఖో, ఖో, అథ్లెటిక్స్ పోటీలను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంఈఓ రాఘవులు, గ్రామ సెక్రటరీ శేఖర్, సీనియర్ ఉపాధ్యాయులు శ్రీనివాస్, పిడి.లు కృష్ణప్రసాద్ , రాజగోపాల్, సుజాత,ప్రతాప్,గంగాధర్, సుప్రియ లు పాల్గొన్నారు.

# చందన పూర్ లో పౌర హక్కుల దినోత్సవం



**మంథని, (జనంసాక్షి) :** పౌర హక్కుల దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం చందన పూర్ గ్రామంలో పౌర హక్కుల దినోత్సవ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ కొండ మంజుల శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో రెండు గ్లాసుల పద్ధతి దళితులకు ఆలయాల ప్రవేశం పై ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ రవిశంకర్ గోదావరిఖని టూ టౌన్ ఎస్ఐ అహ్మదుల్లా, వార్డు సభ్యులు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పెంచికల్ పేట్, రానాపూర్, గుండారంలో గద్దెనెక్కిన సమ్మక్క, సారక్కలు



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా ఉమ్మడి కమాన్ పూర్ మండలంలోని పెంచికల్ పేట్, గుండారం రానాపూర్ గ్రామంలో నిర్వహిస్తున్న వన దేవత జాతర మహోత్సవంలో భాగంగా గురువారం సమ్మక్క గద్దెనెక్కింది. డప్పు చప్పుల్లు.. అమ్మవార్ల పూనకాల మధ్య కోయ పూజారులు సమ్మక్క తల్లిని గద్దె పై ప్రతిష్టించారు. ఇప్పటికే సారాలమ్మ, పగిడిద్ద రాజు, గోవింద రాజులు గద్దెకు చేరి భక్తులకు దర్శనం ఇస్తున్న సంగతి తెలిసిందే. ఇక నుండి వన ప్రవేశం చేసే వరకు సమ్మక్క–సారలక్కల దర్శనం చేసుకుంటూ భక్తులు నిలువెత్తు బంగారం (బెల్లం ) తులాభారం తో పాటు మొక్కలు చెల్లించుకుంటున్నారు. అలాగే పెద్ద సంఖ్యలో భక్తులు సమ్మక్క సారలమ్మ లను దర్శించుకుని వనదేవతల కృపకు పాత్రులవుతున్నారు.

# పుట్టినరోజు సందర్భంగా పాఠశాల గ్రంథాలయ పుస్తకాలకు విరాళం

**కథలాపూర్, జనవరి 30(జనం సాక్షి)**కథలాపూర్ మండలంలోని శుక్రవారం రోజు బొమ్మెన ప్రాథమిక పాఠశాల లో ఒకటవ తరగతి చదువుతున్న పొడేటి అర్జున్ - వనజ గార్ల కుమారుడు అఖిర నందన్ పుట్టినరోజు సందర్భంగా వారి తల్లిదండ్రులు పాఠశాలలోని విద్యార్థులందరికీ రుచి కరమైన భోజనాన్ని అందించి తోటి విద్యార్థుల మధ్య పాఠశాలలో పుట్టినరోజు వేడుకలను జరుపుకోవడం జరిగింది. అలాగే ఇటీవల సర్పంచ్ ఇచ్చిన పిలుపు "కేకు వద్దు - పుస్తకం ముద్దు" మేరకు తన పుట్టిన రోజును పురస్కరించుకొని పాఠశాల గ్రంథాలయ పుస్తకాల కొరకు రూపాయలు 1,116=00 విరాళంగా అందించడం జరిగింది. వీరిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం మరియు గ్రామస్తులు అభినందించి వీరిని ఆదర్శంగా తీసుకొని మరికొంత మంది ముందుకు రావాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అంబటి రవి, రమేష్, ఉపాధ్యాయులు సాయిరెడ్డి, శివకుమార్, ప్రశాంత్, శిరీష, శ్రావణి రాజేశ్వరి, సౌమిక పాల్గొన్నారు.



# రైతు వేదికలో లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ



**ముస్తాబాద్ జనవరి 30 (జనం సాక్షి)** ముస్తాబాద్ మండల కేంద్రంలోని రైతు వేదికలో ఎమ్మార్వో రామచందర్ ఆధ్వర్యంలో మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండలంలోని ప్రతి గ్రామానికి చెందిన కళ్యాణలక్ష్మి లబ్ధిదారులు హాజరై, మొత్తం 94 మంది లబ్ధిదారులకు చెక్కులను మండల ప్రజాప్రతినిధులు, గ్రామ సర్పంచులు చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన నాయకులు, పేదింటి ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పించే కళ్యాణలక్ష్మి పథకం మహిళలకు పెద్ద వరమని పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా అధికారులు నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో రామచందర్, కొండాపూర్ గ్రామ సర్పంచ్ మైపాల్ రెడ్డి, మండల సర్పంచులు, వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# స్త్రీ శక్తిని చాటిన కోవెంట్రీలో సంక్రాంతి సంబరాలు



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి జనవరి 30 (జనంసాక్షి)**లండన్ లోని కోవెంట్రీలో నివసిస్తున్న మహిళల ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించుకున్నారు. సంప్రదాయ విలువలు, సంస్కృతి,కుటుంబీయ వాతావరణాన్ని ప్రతిబింబించేలా ఈ వేడుకలు ప్రజలను ఆకట్టుకున్నాయి.ఆ ప్రాంత మహిళల ఆధ్వర్యంలో సమన్వయంతో నిర్వహించుకున్నారు.సాంస్కృతిక కార్యక్రమాలు, కుటుంబ సమేతంగా పాల్గొన్నారు.కోవెంట్రీలో మహిళలు ఐక్యంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. సంక్రాంతి సంబరాలు మహిళల నాయకత్వంలో సమాజ నిర్మాణంలో వారి పాత్రను మరోసారి స్పష్టంగా చాటిచెప్పారు.

# కమాన్ పూర్‌లో పౌర హక్కుల దినోత్సవం



**మంథని, (జనంసాక్షి) :** పౌర హక్కుల దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల కేంద్రం ఎస్సీ కాలనీలో పౌర హక్కుల దినోత్సవ కార్యక్రమాన్ని తహసిల్దార్ వాసంతి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భం గా గ్రామంలో రెండు గ్లాసుల పద్ధతి దళితులకు ఆలయాల ప్రవేశం పై ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకు న్నారు. ఈ కార్యక్రమంలో కమాన్ పూర్ గ్రామ సర్పంచ్ రంగు ల గౌడ్, ఏఎస్ఐ బాలాజీ, ఆర్ఐ స్రవంతి, ఉప సర్పంచ్ రఫిక్ సోహెల్, వార్డు సభ్యులు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# మహాత్మా గాంధీ కి నివాళులు అర్పించిన సర్పంచ్

**మంథని, (జనంసాక్షి) :** మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల కేంద్రంలోని అంగడి బజార్లో శుక్రవారం మహాత్మా గాంధీ విగ్రహానికి గ్రామ సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రఫిక్ సోహెల్, మాజీ మండల పరిషత్ కో అప్షన్ సభ్యులు ఎమ్. డి ముస్తాక్, హెల్పింగ్ హ్యాండ్స్ అధ్యక్షులు నారపల్లి సతీష్ గౌడ్, వార్డు సభ్యులు మేరుగు కుమార్, నాయకులు నగునూరి నర్సయ్య గౌడ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# వాహనాల తనిఖీలలో రూ 20 లక్షల పట్టివేత



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి జనవరి 30 (జనంసాక్షి)**రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని రగుడు చెక్ పోస్ట్ వద్ద శుక్రవారం ఉదయం ఎస్ఎస్టి బృందం చెక్‌పోస్ట్ లో వాహన తనిఖీలు నిర్వహిస్తున్నారు.వేములవాడకు చెందిన వ్యక్తి కారును తనిఖీ చేయగా అందులో నగదు రూ 20 లక్షలు గుర్తించారు.ఆ నగదును ఎన్నికల నిబంధనల ప్రకారం ఎస్ఎస్టి బృందం ఇన్‌చార్జ్ జి. ఆనంద్,ఏపీఆర్ఓ లు సాక్షుల ద్వారా పంచనామా చేసి స్వాధీనం చేసుకున్నారు.అట్టి డబ్బుపై విచారణ చేపడుతున్నారు.

# అధికారులను నిలదీసిన వివిధ పార్టీ నాయకులు



**ముస్తాబాద్ జనవరి 29 (జనం సాక్షి)**రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు అండగా ఉండాలని కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులను అందించే కార్యక్రమం చేపట్టారు. ఒక సంకల్పంతో ముందుకు పోతుంటే మరోపక్క వివిధ పార్టీల నాయకులు ఫోటో కాల్ పాటించడం లేదని. రెవెన్యూ అధికారులను నిలదీశారు. ఓ పక్క కాంగ్రెస్ నాయకులు ముఖ్యమంత్రి ఫోటో లేదని ఆరోపణ, మరోపక్క ఫోటో కాల్ పాటించడం లేదు ఆవేదన మధ్యలో షాది ముబారక్ కళ్యాణ్ లక్ష్మి చెక్కుల లబ్ధిదారులు వివిధ పార్టీల నాయకులు సర్పంచులు ప్రజాప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# దేశంలో శాంతి సమానత్వం ఉండాలి గాంధీ వర్ధంతిలో ఎమ్మెల్యే తోట

**బిచ్కుంద జుక్కల్ జనవరి (జనంసాక్షి)** జనవరి 30 వ తేదీన జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతిని భారతదేశం గౌరవంగా జరుపుకుంటుంది. 1948 జనవరి 30న ఢిల్లీలోని బిర్లా భవన్ ప్రస్తుతం గాంధీ స్మృతి లోని ప్రార్థనా సమావేశంలో నాథూరాం గాడ్సే కాల్పులు జరపడంతో మహాత్ముడు ప్రాణాలు కోల్పోయారు. ఈ రోజును దేశవ్యాప్తంగా అమరవీరుల సంస్మరణ దినంగా పాటిస్తున్నారు. ఇందులో భాగంగా కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శాసనసభ సభ్యుడు తోట లక్ష్మి కాంతారావు గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మా గాంధీ అహింసా మార్గంలో దేశ స్వాతంత్ర్య సాధనకు నాయకత్వం వహించి, సత్యం, న్యాయం, సమానత్వం, గ్రామ స్వరాజ్యం వంటి విలువలను దేశ ప్రజలకు అందించిన మహానీయుడని కొనియాడారు.

పేదలు, గ్రామీణ ప్రజల అభ్యున్నతే గాంధీజీ కల అని గుర్తుచేశారు. గాంధీజీ ఆశయాలకు ప్రతీకగా తీసుకువచ్చిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం ద్వారా గ్రామీణ పేదలకు ఏడాదికి కనీసం 100 రోజుల ఉపాధి హామీ కల్పించి, వారి జీవన భద్రతను కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ధారించిందన్నారు. అంతేగాకుండా ఈ చట్టం గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలిచిందని తెలిపారు. అయితే గ్రామీణ పేదల హక్కులను కాలరాస్తూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్ గార్ అండ్ అజీవిక మిషన్ (గ్రామీణ) చట్టం వీబీజీ రామ్‌జీను తక్షణమే రద్దు చేయాలని ఎమ్మెల్యే డిమాండ్ చేశారు. ఇలాంటి ప్రజా అనుకూల చట్టాలను బలహీనపరిచే ప్రయత్నాలను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని స్పష్టం చేశారు. హింస, భయం కంటే అహింస, ధైర్యం ఎంతో గొప్పవి అనే ప్రాథమిక మంత్రాన్ని మహాత్ముడు మనకు ఇచ్చారని చెప్పారు. కార్యక్రమంలో సాయాగౌడ్, శేషు, మురళీ గౌడ్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## కుంభమేళా మేడారం జాతరలో పరిశుభ్రతకు పెద్దపల్లి జిల్లా అధికారుల కీలక సేవలు



పెద్దపల్లి,జనవరి 30(జనంసాక్షి) : మేడారం సమ్మక్క--సారలమ్మ జాతర విధుల్లో పెద్దపల్లి జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య నేతృత్వంలో పారిశుధ్య విభాగం కీలక పాత్ర పోషించింది. జాతర నిర్వహణ కాలంలో పరిశుభ్రతే ప్రధాన లక్ష్యంగా జనవరి 26 నుంచి పారిశుధ్య పనులను సమర్థంగా నిర్వహిస్తున్నారు.లక్షలాది భక్తులు తరలివచ్చే ఈ మహాజాతరలో ఎలాంటి అపరిశుభ్రత లేకుండా చర్యలు తీసుకోవడం ప్రశంసనీయమని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.ఈ విధుల్లో పెద్దపల్లి జిల్లా డీపీఓ వీర బుచ్చయ్య, మంథని డీఎల్‌పీఓ కొమురయ్య నేతృత్వంలో ఎంపీఓలు సుధర్శన్, షబ్బీర్, ఆరిఫ్, రమేష్, పవన్, శేషసూరి, శరత్, పారిశుధ్య సిబ్బంది నిరంతరం సేవలందిస్తున్నారు. జాతర ప్రాంగణం,భక్తుల రాకపోకల మార్గాలు,శిబిరాల పరిసరాలు శుభ్రంగా ఉండేలా ప్రత్యేక దృష్టి సారించారు.వెయ్యేళ్ల చరిత్ర గల మేడారం జాతరలో పరిశుభ్రత అనేది ఒక సవాలుతో కూడిన పని అయినప్పటికీ, అధికారులు--సిబ్బంది సమన్వయంతో పనిచేసి తమ బాధ్యతను సమర్థంగా నిర్వర్తిస్తున్నారు.ఉదయం నుంచి రాత్రి వరకు చెత్త తొలగింపు,పారిశుధ్య నిర్వహణ,అవగాహన కల్పన వంటి పనులు చేపట్టి భక్తులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకున్నారు. సమ్మక్క--సారలమ్మ జాతర విజయవంతంగా సాగడంలో పారిశుధ్య సిబ్బంది చేసిన కృషి కీలకమని భక్తులు పేర్కొంటున్నారు.

## మున్సిపల్ ఎన్నికల నామినేషన్ ప్రక్రియ ను పరిశీలించిన అధికారులు



**పెద్దపల్లి,జనవరి 30(జనంసాక్షి) :** పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్ సందర్బంగా మున్సిపల్ కార్యాలయంలో చివరి రోజు జరుగుతున్న నామినేషన్ ప్రక్రియను పరిశీలించిన ఎలక్షన్ జనరల్ అబ్జర్వర్ పద్మజ రాణి,ఎక్స్పెండచర్ అబ్జర్వర్ సుజాత,మున్సిపల్ కార్యాలయంలో నామినేషన్ సందర్బంగా బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించిన పెద్దపల్లిఏసిపి గజ్జి కృష్ణ,వారి వెంట ఎన్నికల అధికారి అండ్ మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్,టౌన్ ప్లానింగ్ అధికారి వినయ్,అసిస్టెంట్ ఇంజనీర్ సతీష్,ఎన్నికల మాస్టర్ ట్రైనర్ కృష్ణ రెడ్డిస్థానిక సి కే ప్రవీణ్ కుమార్ ఎస్ ఐ లక్ష్మణ్ రావు,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## పెంచికల్ పేట్ గ్రామంలో కుష్ఠు వ్యాధి అవగాహన ప్రచారంలో భాగంగా వాగ్దానం



**పెద్దపల్లి,జనవరి 30(జనంసాక్షి) :** మన కుటుంబంలో లేదా పొరుగు వారిలో లేదా ఈ సమాజంలో ఎవరికైనా చర్మంపై స్పర్శ కోల్పోయిన మచ్చలు ఉండి వాటికి తాకినప్పుడు లేదా దానిమీద నొప్పి కలిగినప్పుడు తెలియకపోతే వారిని సమీప ఆసుపత్రికి వెళ్లి డాక్టర్ ని సంప్రదించి వ్యాధి నిర్ధారణ చేసుకొని తగిన చికిత్స తీసుకొమ్మని సలహా ఇవ్వాలని ఏఎన్ఎం మేటిల్డ స్థానికులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో పెంచికల్ పేట్ పంచాయతీ కార్యదర్శి ప్రవళిక, నాగారం కార్యదర్శి రాంమోహన్ గ్రామ సర్పంచ్ పల్లె మాధవి-నారాయణ, మాజీ సర్పంచ్ కొండ కల్యాణి కరొబార్ శంకర్ పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మా గాంధీ 78వ వర్థంతి

**ఎల్లారెడ్డిపేట, జనవరి 30, (జనంసాక్షి) :** జాతిపిత మహాత్మా గాంధీ 78వ వర్థంతి సందర్భంగా ఎల్లారెడ్డపేట మండల కేంద్రం లోని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షులు బొమ్మకంటి రవి గుప్తా ఆధ్వర్యంలో శుక్రవారం గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. గ్రామపంచాయతీ ఆవరణలోని మహాత్మా గాంధీ విగ్రహానికి పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో ఉపసర్పంచ్ బందారపు బాల్‌రెడ్డి, వార్డు సభ్యులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అమరవీరుల సంస్మరణదినం సందర్భంగా పాల్గొన్న అందరు రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో నర్సయ్య, గుర్రపు రాములు, నవాబ్, వార్డు సభ్యులు శ్యామ రామచంద్రం, మల్లారం మానస రాజేందర్‌రెడ్డి, గరిపెల్లి అశోక్ గుప్తాలు పాల్గొన్నారు.

## ఎల్లారెడ్డిపేట మండలం నుండి జాగృతిలో చేరికలు



**ఎల్లారెడ్డిపేట, జనవరి 30, (జనంసాక్షి) :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో తెలంగాణ జాగృతి జిల్లా కో-కన్వీనర్ వరద సతీష్‌కుమార్ ఆధ్వర్యంలో తెలంగాణ జాగృతి రాష్ట్రకార్యదర్శి క్రమశిక్షణ కమిటి చైర్మన్ దండెం ఆనందం పిలుపుమేరకు జాగృతి అధినేత్రి కవిత సమక్షంలో భారీగా జాగృతిలో చేరారు. ఎల్లారెడ్డిపేట మండలంలోని తిమ్మాపూర్ గ్రామానికి చెందిన బిజెపి యువమోర్చా నాయకులు లింగం లింబ్రాది, నారాయణపూర్ గ్రామానికి చెందిన ఎల్లారెడ్డిపేట వడ్డేర సంఘం మాజీ మండల అధ్యక్షులు ఓర్సు అశోక్‌లు హైదరాబాద్‌లోని బంజారాహిల్స్ తెలంగాణ జాగృతి కేంద్ర కార్యాలయంలో తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత చేతుల మీదుగా కండువా కప్పి జాగృతిలోకి ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కో-కన్వీనర్ వరద సతీష్ కుమార్ మాట్లాడుతూ కవిత జాగృతి జనం బాట కార్యక్రమాన్ని అన్ని జిల్లా కేంద్రాల్లో పర్యటించి ప్రజా సమస్యల పరిష్కారం దిశగా అడుగులు వేస్తూ సామాజిక తెలంగాణ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు, మహిళ బిల్లు తదితర అంశాలపై గలమె త్తుతూ రాష్ట్రమంతట పర్యటిస్తున్న క్రమంలో అలాగే రానున్న కాలంలో కవిత కొత్త పార్టీ పెడుతున్న సందర్భంగా కవిత చేపడుతున్న కార్యక్ర మాలకు ఆకర్షితులై రాజన్నసిరిసిల్ల జిల్లా కేంద్రంలోని యువత చాలమంది జాగృతిలోకి రావడానికి సిద్దంగా ఉన్నారన్నారు. రాబోయే రోజులలో ఇంకా పెద్ద ఎత్తున చేరికలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కదిర భాస్కర్, పొందుర్తి ఉమేష్‌లు ఉన్నారు.

## వనదేవతలకు మొక్కులు చెల్లించుకున్న భక్తులు

**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా ఉమ్మడి కమాన్ పూర్ మండలంలోని పెంచికల్ పేట్, గుండారం రానాపూర్ గ్రామంలో నిర్వహిస్తున్న వన దేవత జాతర మహోత్సవంలో భాగంగా సమ్మక్క సారక్కలు, పగిడిద్ద రాజు, గోవింద రాజులు బుధ గురువారాల్లో గద్దెలకు చేరడంతో శుక్రవారం పెద్ద సంఖ్యలో భక్తులు వనదేవతలను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. గుండారంలో వనదేవతలను కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు ఇనగంటి రామారావు దర్శించుకున్నారు. రానాపూర్ లో అల్ట్రాటెక్ సిమెంట్ ఫ్యాక్టరీ యూనియన్ అధ్యక్షులు బయ్యపు మనోహర్ రెడ్డి దంపతులు, మాజీ సింగిల్ విండో చైర్మన్ బయ్యపు జగన్మోహన్ రెడ్డి దంపతులు వనదేవతలను దర్శించుకున్నారు. సమ్మక్క- సారలక్కల దర్శనం చేసుకుంటూ భక్తులు నిలువెత్తు బంగారం (బెల్లం ) తులాభారం తో పాటు మొక్కలు చెల్లించుకున్నారు. ఈ ఉత్సవాల్లో ఆయా గ్రామాల జాతర కమిటీ సభ్యులు, సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లు, పాలకవర్గ సభ్యులు, మాజీ ప్రజా ప్రతినిధులు, పలు పార్టీల నాయకులు, అలాగే పెద్ద సంఖ్యలో భక్తులు సమ్మక్క సారలమ్మ లను దర్శించుకుని వనదేవతల కృపకు పాత్రులవుతున్నారు.



## సీఎం కప్పు మండల స్థాయి క్రీడా పోటీలు



**ముస్తాబాద్ జనవరి 30( జనం సాక్షి)**ముస్తాబాద్ మండల కేంద్రంలోని నామాపూర్ జిల్లా పరిషత్ పాఠశాల మైదానంలో సీఎం కప్పు మండల స్థాయి క్రీడా పోటీలు ఘనంగా కొనసాగుతున్నాయి. మహిళ విభాగానికి చెందిన విజయవంతంగా ముగిశాయి. మహిళ కోకో పోటీలో ప్రథమ స్థానం నామాపూర్, తృతీయ స్థానం చీకోడ్, మహిళా కబడ్డీ పోటీలో ప్రథమ స్థానం ముస్తాబాద్ తృతీయ స్థానం అవునూర్, లాంగ్ జంప్ విభాగంలో విజేతగా కూర గీత ప్రోగ్రాం క్లస్టర్ ప్రథమ స్థానం పుల్లూరు రచన ముస్తాబాద్ క్లస్టర్ తృతీయ స్థానం సాధించారు, షాట్ పుట్ విభాగంలో బుచ్చెల్లి హృతిక ప్రియదర్శిని బదనకల్ క్లస్టర్ మొదటి స్థానం గొడుగు మానస నామాపూర్ క్లస్టర్ తృతీయ స్థానం, 100 మీటర్ రన్నింగ్ విభగంలో శ్రావణి చీకోడ్ క్లస్టర్ ప్రదామ స్థానం, మని హర్షిని మద్దికుంట క్లస్టర్ తృతీయ స్థానం సాధించారు, ఈ పోటీలో వివిధ గ్రామాల క్రీడాకారులను ఉత్సంగా పాల్గొని పద్యము కనబరిచారు విజేతలైన జట్టను జవాబులు అభినందించారు, ఈ కార్యక్రమాన్ని సీఎం కప్పు మండల స్థాయి కమిటీ సభ్యులు ఎంపీడీవో లచ్చులు ఎంఈఓ నిమ్మల రాజిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఏళ్ల బాల్రెడ్డి, నామిపూర్ గ్రామ సర్పంచి మాదాసు అనిల్ ఆంజనేయులు, ఉపసర్పంచ్ తాడేపు కొమరయ్య మార్కెట్ చైర్మన్ తలారి రాణి, గుండెలి శ్రీనివాస్, ఉపాధ్యాయులు అనిల్ గౌడ్, శ్రీనివాస్, పరుశరాములు రాజశేఖర్ ,శ్యాంసుందర్ వివిధ గ్రామాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

## మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కి నోటీసులు ఇవ్వడం అన్యాయం




**ముస్తాబాద్ జనవరి 30( జనం సాక్షి)**కాంగ్రెస్ సర్కార్ కి రోజులు దగ్గరపడ్డాయి కాంగ్రెస్ కి మున్సిపల్ ఎన్నికల్లో ఓటమి భయంతో వేధింపులు అధికారం రాజకీయాలకు పరాకాష్ట మండల బి ఆర్ ఎస్ వి అధ్యక్షులు ఎండి నవాజ్ ఆగ్రహం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ కెసిఆర్ గారికి ఫోన్ టాపింగ్ కేసులో సీట్ నోటీసులు ఇవ్వడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. తెలంగాణలో ప్రజా పాలన కాదు నోటీసుల పాలన డైవర్షన్ పాలన కక్ష, సాధింపు పాలన నడుస్తుంది తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన ఘనత కెసిఆర్ ది ప్రత్యేక రాష్ట్రం ఏర్పడితేనే ఇవాళ నువ్వు ముఖ్యమంత్రిగా ఇప్పుడు పని చేస్తున్నావ్. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అరాచక పాలనను తెలంగాణ ప్రజలందరూ గమనిస్తున్నారు మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి కారు కాల్చి వాత పెట్టడానికి సిద్ధమయ్యారు అన్నారు ఎండి నవాజ్

## ఫిబ్రవరి నెలలో 50 ఎకరాల ఆయిల్ ఫామ్ ప్లాంటేషన్ పూర్తి కావాలి

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి,జనవరి 30(జనంసాక్షి) :** ఫిబ్రవరి నెలలో 50 ఎకరాల ఆయిల్ ఫామ్ ప్లాంటేషన్ పూర్తి కావాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి అన్నారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి మండలం రంగాపూర్, గట్టి సింగారం గ్రామాలలో రవీందర్ రెడ్డి అనే రైతు నూతనంగా సాగు చేస్తున్న ఆయిల్ ఫామ్ పంట పొలాలను ట్రాక్టర్ పై ప్రయాణిస్తూ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ రంగాపూర్, గట్టి సింగారం గ్రామాలలో రైతులందరూ కలిసి 100 ఎకరాల వరకు ఆయిల్ ఫామ్ సాగుకు ముందుకు వచ్చారని తెలిపారు. ఆయిల్ ఫామ్ పంట ప్రోత్సహించేందుకు ఇక్కడ గుట్ట పై విద్యుత్ సరఫరా నిమిత్తం 9 లక్షల రూపాయలు కలెక్టరేట్ నుంచి కేటాయించి పనులు పూర్తి చేసామని కలెక్టర్ పేర్కొన్నారు. ఫిబ్రవరి నెలలో 50 ఎకరాలలో ఆయిల్ మొక్కల నాటే పనులు పూర్తి కావాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా హార్టికల్చర్ అధికారి జగన్ మోహన్ రెడ్డి, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సమక్షంలో భారీగా చేరికలు



**రుద్రంగి జనవరి 29 (జనం సాక్షి )**వేములవాడ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీలోకి వలసల జోరు కొనసాగుతోంది. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు మరియు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చేపడుతున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై బీఆర్ఎస్ పార్టీ నుండి వివిధ ఉమ్మడి మానాల పరిధిలోని తండాల వాసులు భారీగా కాంగ్రెస్‌లో చేరుతున్నారు .రుద్రంగి మండలం బడి తండా కు చెందిన గుగులోత్ రాజు నాయక్, మోహన్, తిరుపతి, అంగోత్ తిరుపతి, నరేందర్, సుమన్, బానోత్ వినోద్, రాజు, మనోజ్.రూప్లా నాయక్ తండా చెందిన లోలావత్ దేవా నాయక్.జ్యోద్యా తండా కు చెందిన గుగులోత్ శ్రీనివాస్,సర్పంచ్ తండా కు చెందిన బీఆర్ఎస్ మాజీ ఉప సర్పంచ్ గుగులోత్ గణపతి,దేగావత్ తండా వార్డు మెంబర్ కున్సోత్ లక్పతి తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు..వారికి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తండాల సమగ్ర అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు.. ఈ కార్యక్రమంలో భూక్యా లక్ష్మణ్ నాయక్,బానోత్ గంగాధర్, బానోత్ రామదాస్,గుగులోత్ రఘుపతి నాయక్,గుగులోత్ మదన్, భూక్యా తిరుపతి, బానోత్ రమేష్, గుగులోత్ రాజు, భూక్యా జవహర్లాల్, మరియు గుగులోత్ రమేష్ తదితరులు ఉన్నారు.

## సాలూర మండలంలో ఘనంగా ప్రారంభమైన సీఎం కప్ క్రీడలు



**బోధన్, జనవరి 30 (జనంసాక్షి ) :** సాలూర మండలంలోని గ్రామీణ మరియు పట్టణ ప్రాంతం మరియు 18 సంవత్సరాలలోపు యువతీ-యువకులకు సాలూర మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ పాఠశాలలో సీఎం కప్ క్రీడా పోటీలను ఘనంగా ప్రారంభమైనాయి. ఈ క్రీడా పోటీల్లో కబడ్డీ, వాలీబాల్, కోకో, అథ్లెటిక్స్ తదితర విభాగాల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సాలూర ఎంపీడీవో శ్రీనివాస్, తహసీల్దార్ శశిభూషణ్, మండల విద్యాశాఖ అధికారి రాజీ మంజుషలు మాట్లాడుతూ, విద్యతో పాటు క్రీడలు కూడా సమానంగా అవసరమని పేర్కొన్నారు. క్రీడల ద్వారా విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఆరోగ్యం, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని, యువతలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని వివరించారు. యువత శారీరకంగా, మానసికంగా దృఢంగా ఎదగాలంటే క్రీడలు ఎంతో అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సొక్కం లావణ్య రవి, బోధన్ మార్కెట్ కమిటీ చైర్మన్ చీల శంకర్, మాజీ సహకార సంఘం చైర్మన్ అల్లె జనార్ధన్, మందర్న మాజీ సర్పంచ్ రవి, ఖాజాపూర్ అశోక్, ఇల్తేపు శంకర్, పీడీలు, గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను పరిశీలించిన జనరల్ అబ్జర్వర్



**బోధన్, జనవరి 30 ( జనంసాక్షి ) :** మున్సిపల్ ఎన్నికల సాధారణ పరిశీలకులు సీహెచ్. సత్యనారాయణ రెడ్డి నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను శుక్రవారం పరిశీలించారు. బోధన్ మున్సిపల్ పరిధిలో ప్రభుత్వ జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాలలో స్వీకరిస్తున్న నామినేషన్ల కేంద్రాలను పరిశీలించారు. నిబంధనలకు అనుగుణంగా స్వీకరణ ప్రక్రియ జరుగుతోందా అని నిశిత పరిశీలన చేశారు. నామినేషన్ల స్వీకరణ కేంద్రాలలో అందుబాటులో ఉన్న సదుపాయాలు, హెల్ప్ డెస్క్ లను పరిశీలించారు. నామినేషన్ల స్క్రూటినీ, ఉపసంహరణ, పోలింగ్, కౌంటింగ్ ఏర్పాట్ల సన్నద్ధతపై అధికారులతో చర్చించి, బ్యాలెట్ బాక్సులు, ఎన్నికల మెటీరియల్ గురించి అడిగి తెలుసుకున్నారు. టీ పోల్ యాప్ లో ఎన్నికల రిపోర్టులు అప్లోడ్ చేస్తున్న వైనాన్ని పరిశీలించారు. అబ్జర్వర్ వెంట బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, బోధన్ మున్సిపల్ కమిషనర్ జాదవ్ కృష్ణ, తహసీల్దార్ విఠల్, ఏసిపి శ్రీనివాస్, డీఈ యోగేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల హక్కుల కోసం పోరాటానికి శ్రీకారం



### 35 ఉపాధ్యాయ సంఘాలతో ఉద్యమాలకు సిద్ధం పిఆర్‌టియుటి ఎస్

**బోయిన్ పల్లి, జనవరి 30 (జనం సాక్షి):**ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ఐక్య ఉద్యమానికి పీ ఆర్ టి యు టి ఎస్ శ్రీకారం. రాజన్న సిరిసిల్ల జిల్లా బోయిన్ పల్లి మండలం వరదవెల్లి ఉన్నత పాఠశాలలో ఆలూరి ఆనందరావు పదవీ విరమణ మహోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుంకరి బిక్షం గౌడ్ మాట్లాడుతూ, రానున్న రోజుల్లో ఉపాధ్యాయుల సమస్యలపై 35 ఉపాధ్యాయ సంఘాలను ఐక్యపరిచి ఉద్యమాలకు సిద్ధం అవుతున్నామని ప్రభుత్వానికి హెచ్చరించారు. పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయులకు సంబంధించిన పెండింగ్ బకాయిలను గత రెండున్నర సంవత్సరాలుగా ప్రభుత్వం చెల్లించకపోవడం అత్యంత దురదృష్టకరమని విమర్శించారు. అలాగే 2023 జూలై నుంచి అమలు కావలసిన పిఆర్సిని ఇప్పటికీ అమలు చేయకపోవడంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ నిర్లక్ష్య ధోరణి కారణంగా ఉద్యోగ, ఉపాధ్యాయ వర్గాలు తీవ్ర నిరాశ, నిస్పృహల్లో ఉన్నాయని తెలిపారు. అనంతరం పీ ఆర్ టి యు టి ఎస్ అధికార ప్రతినిధి వంగ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ, ఇన్‌సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు కల్పించాలనే డిమాండ్‌తో ఫిబ్రవరి 5,న నిర్వహించనున్న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు సయ్యద్ మహమ్మద్, గ్రామ సర్పంచ్ చల్లా శ్రీనివాసరెడ్డి, ఉప సర్పంచ్ మందాల వరుణ్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్ పర్సన్ వల్లంపట్ల వజ్రమ్మ,బోయిన్ మండల అధ్యక్షుడు ఏరువా రఘునాథ్ ప్రధాన కార్యదర్శి వెంకటరమణ లతో పాటు పీ ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పిఓ,ఎపిఓ లకు శిక్షణ నిర్వహించిన సబ్ కలెక్టర్లు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 30 (జనం సాక్షి)** మున్సిపల్ ఎన్నికల నిర్వహణను సజావుగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం పిఒ లు, ఎపిఒ లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ శిక్షణకు సాధారణ పరిశీలకులు ప్రశాంత్ కుమార్ అదనపు కలెక్టర్లు విక్టర్, మధుమోహన్ హాజరై అధికారులకు దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఎన్నికల విధుల్లో ఉన్న ప్రతి అధికారి ఎన్నికల నిబంధనలను పూర్తిగా అవగాహన చేసుకుని బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని సూచించారు. పోలింగ్ ప్రక్రియలో పారదర్శకత, క్రమశిక్షణ తప్పనిసరిగా పాటించాలని, ఎలాంటి నిర్లక్ష్యం చోటు చేసుకోకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని అన్నారు.పోలింగ్ రోజు ఎదురయ్యే వివిధ పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేలా అధికారులు ముందస్తు ప్రణాళికతో పనిచేయాలని, ఎన్నికల సంఘం ఆదేశాలను కచ్చితంగా అమలు చేయాలని వారు స్పష్టం చేశారు.ఈ సందర్భంగా మాస్టర్ ట్రైనర్లు శిక్షణ లో భాగంగా ఎన్నికల అధికారులకు అవగాహన కల్పిస్తూ మున్సిపల్ ఎన్నికలు స్వేచ్ఛాయుతంగా, న్యాయంగా ,ప్రశాంత వాతావరణంలో నిర్వహించబడేందుకు పోలింగ్ ఆఫీసర్ అసిస్టెంట్ పోలింగ్ ఆఫీసర్ లు కీలక పాత్ర పోషిస్తారని, పోలింగ్ రోజున పోలింగ్ కేంద్రంలో మొత్తం ప్రక్రియను సజావుగా నిర్వహించడం పిఒ ప్రధాన బాధ్యత అని అన్నారు. ఓటింగ్ ప్రారంభానికి ముందు పోలింగ్ సామగ్రి సక్రమంగా ఉందో లేదో పరిశీలించడం, మాక్ పోలింగ్ నిర్వహించడం, పోలింగ్ ఏజెంట్ల సమక్షంలో బ్యాలెట్ బాక్స్ లు సిద్ధం చేయడం వంటి బాధ్యతలు నిర్వహించాలని, ఓటర్ల గుర్తింపు, ఓటరు జాబితా ప్రకారం ఓటు హక్కు కల్పించడం, ఎన్నికల నిబంధనలను కచ్చితంగా అమలు చేయడం పోలింగ్ ఆఫీసర్ అసిస్టెంట్ పోలింగ్ ఆఫీసర్ ల సంయుక్త బాధ్యత అని. ఎన్నికల సమయంలో ఎలాంటి అవకతవకలు జరగకుండా చూడటం, సమస్యలు తలెత్తినప్పుడు వెంటనే ఉన్నతాధికారులకు సమాచారం ఇవ్వడం కూడా వారి విధుల్లో భాగం అని, అలాగే పోలింగ్ ముగిసిన అనంతరం ఓటింగ్ యంత్రాలను సీల్ చేయడం, అవసరమైన పత్రాలను పూర్తిచేసి భద్రంగా స్ట్రాంగ్ రూమ్‌కు తరలించడం వంటి కీలక బాధ్యతలను కూడా పిఒ,ఎపిఒ లు నిర్వర్తిస్తారన్నారు.ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికల విశ్వసనీయతను కాపాడడంలో పిఒ, ఎపిఒ ల పాత్ర అత్యంత కీలకమైనదని వారి నిబద్ధత, పారదర్శకత తో ఎన్నికల ప్రక్రియ విజయవంతం చేయాలని అన్నారు.ఈ శిక్షణ కార్యక్రమం లో డీఈఓ రాజు, మున్సిపల్ కమిషనర్ రాజేందర్ సంబంధిత ఎన్నికల అధికారులు,పిఒ,ఎపిఒ లు పాల్గొన్నారు.

# ప్రమాదవశత్తు నిప్పు అంటుకొని వృద్ధుడి మృతి

### కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్న ఏఎస్ఐ వీర తిరుపతి



**జనవరి 30 (జనం సాక్షి) చిగురుమామిడి:**ప్రమాదవశత్తు నిప్పట్టుకొని వృద్ధుడు సజీవ దహనమైన విషాద సంఘటన కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంలో శుక్రవారం చోటుచేసుకుంది .వివరాల్లోకి వెళితే పోలీసులు గ్రామస్తుల తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.చిగురుమామిడి మండల కేంద్రానికి చెందిన పొన్నం ఆగయ్య(80) వృద్ధాప్యంచే గత ఆరేడు సంవత్సరంల నుండి ఎలాంటి పని చేయకుండా ఇంటి వద్దనే ఉంటున్నాడు.అతని భార్య కనకవ్వ కరీంనగర్ లో కూరగాయలు విక్రయిస్తు జీవిస్తున్నారు .కనకవ్వ కూరగాయలు విక్రయించేందుకు కరీంనగర్ వెళ్ళగా ఆగయ్య ఒక్కడే తమ ఇంటిలోని గదిలో పడుకున్నాడు.పక్క గదిలో ఆగయ్య కొడుకు సమ్మయ్య పడుకున్నాడు.రాత్రి అందద 12:30గంటలకు ఆగయ్య మూలుగున్నట్లు వినిపించగా అతని కొడుకు సమ్మయ్య మెలకువ వచ్చి లేచి వెళ్లి ఆగయ్య పడుకున్న గది తలుపు తట్టగా లోపలి నుండి గడియ పెట్టి ఉన్నది.సమ్మయ్య కిటికీలో నుండి చూడగా ఆగయ్య కు నిప్పంటుకొని మండుచున్నాడు.సమ్మయ్య వికలాంగుడు కావడంతో వెంటనే చుట్టుపక్కల వారిని లేపి గడ్డపారతో బలవంతంగా తలుపు తెరిచి చూసేసరికి ఆగయ్య పూర్తిగా కాలిపోయి మృతి చెంది ఉన్నారు .ఆగయ్యకు బీడీలు తాగే అలవాటు ఉన్నది.రాత్రి అతను బీడీ త్రాగుటకు అగ్గిపుల్ల గీసి బీడీ అంటించుకునే క్రమంలో ప్రమాదవశాత్తు మండు మంటలు ఆగయ్యకు అంటుకొని శరీరం పూర్తిగా ఖాళీ మృతి చెందారని కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ వీర తిరుపతి తెలిపారు .మృతునికి ఒక కుమారుడు,ఇద్దరుకూతుళ్లు ఉన్నట్లు పేర్కొన్నారు.

# రాజకీయ లబ్ది కోసమే ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి రాద్ధాంతం




**హైకోర్టు ఆదేశాల మేరకే సమ్మక్క జాతర నిర్వహణ**
**1976 నుండి పాడి సుధాకర్ రెడ్డి వంశీయులది జాతర నిర్వహణ**
**కరీంనగర్ సీపీని కులం పేరుతో దూషించడం సరైన పద్ధతికాదు**
**యప్ టీవీ అధినేత పాడి ఉదయ్ నందన్ రెడ్డి.**

**వీణవంక జనవరి 30(జనం సాక్షి)** వీణవంక కేవలం రాజకీయ లబ్ది కోసమే హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిర్రెడ్డి సమ్మక్క – సారలమ్మ జాతర వద్ద రాద్ధాంతం చేశారని యఫ్ టీవీ అధినేత సీఈఓ పాడి ఉదయ్ నందన్ రెడ్డి అన్నారు.వీణవంక మండల కేంద్రంలోని వారి నివాసంలో పాడి ఉదయ్ నందన్ రెడ్డి శుక్రవారం రోజున విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మా తాత అయిన పాడి సుధాకర్ రెడ్డి 1976లో సమ్మక్క – సారలమ్మ జాతర ప్రారంభించి1980 నుండి వారి స్వంత పట్టా భూమిలో వారి పెదనాన్న రామకృష్ణా రెడ్డి జాతర నిర్వహించే వారని వారి వృద్ధాప్యం తర్వాత 20 సంవత్సరాలుగా ఉదయ్ నందన్ రెడ్డి ఆధ్వర్యంలో సమ్మక్క సారలమ్మ జాతర నిర్వహించడం జరుగుతుందని వారు తెలిపారు.ఈ ఏడాదితో 50 సంవత్సరాలు సమ్మక్క సారలమ్మ జాతర పూర్తవుతున్న సందర్భంగా భారీ ఏర్పాట్లు చేస్తూ,ఇతర రాష్ట్రాల నుండి భక్తులకు అన్ని రకాల ఏర్పాట్లు చేస్తుండటంతో పాడి రామకృష్ణా రెడ్డికి,పాడి ఉదయ్ నందన్ వస్తున్న పేరు ప్రతిష్టలను ఓర్వలేక హుజరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కుట్రపూరితంగా వివాదాలు సృష్టించార న్నారు.2020,2022 లో బిఆర్ఎస్ పార్టీలో ఎమ్మెల్సీ అయినప్పటి నుండి అధికారం ఉందని తన అనుచర వర్గాన్నీ రెచ్చగొడుతూ రాజకీయం చేస్తున్నారన్నారు.పాడి ఉదయ్ నందన్ రెడ్డి హైకోర్టును ఆశ్రయించగా కోర్టు ఇచ్చిన ఆదేశాల మేరకే జాతరను వైభవోపేతంగా నిర్వహిస్తున్నామని,ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి మాత్రం కోర్టు ఆదేశాలను దిక్కరిస్తూ సమ్మక్క దేవత గద్దెలపైకి రాకముందే వెళ్ళి కొబ్బరికాయ కొట్టనిస్తలేరని నానా హంగామా చేశారని,గద్దెల పైనే బాఠాయించడంతో శాంతిభద్రలతకు విఘాతం కలుగుతుందని పోలీసులు జోక్యం చేసుకొని అక్కడి నుండి పాడి కౌశిక్ రెడ్డి కు తీసుకువెళ్ళారని తెలిపారు.కోర్టు ఆదేశాల మేరకు ప్రజలకు రక్షణ కల్పిస్తున్న పోలీసులను,కరీంనగర్ సీపీ గౌస్ ఆలం ను కులం పేరుతో తిట్టడం ఎంతవరకు సమంజసమని,అలాగే హుజురాబాద్ ఏసిపి మాధవి విధులు నిర్వహిస్తున్న వారికి బెదిరించడం సరైన పద్ధతి కాదన్నారు.దళిత సర్పంచిని కొబ్బరికాయ కొట్టనివ్వలేదని అనడం నిజం కాదని, సమ్మక్క గద్దెకు రాకముందే కొబ్బరికాయ కొట్టడం సరికాదని సూచించారన్నారు.జాతరకు ముందు ఎండోమెంట్ ద్వారా,జాతర నిర్వాహకుల ద్వారా వీణవంక సర్పంచ్ దాసరపు సరోజన రాజేంద్ర ప్రసాద్ ను ఎన్నిసార్లు సమాచారం ఇచ్చినా స్పందించలేదని తెలిపారు.రాజకీయ లబ్దికోసం వివాదాలు సృష్టించకుండా రెండు లక్షల పైచిలుకు ఉన్న హుజూరాబాద్ నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి కి సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎక్కేటి రఘుపాల్ రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచ్లు కలకొండ సరోజన మధుకర్ రెడ్డి,అందే శ్రీమతి కుమార్,దూడపాక శ్రీవేణి రాజు,దాసరపు సమ్మయ్య,మాజీ జెడ్పిటిసి దాసరపు ప్రభాకర్,మాజీ మండల కో ఆప్షన్ మెంబర్ అబ్దుల్ హమీద్,గంగాడి తిరుపతిరెడ్డి, వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ మాదాసి సునీల్,తోపాటు నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ సీపీకి ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి క్షమాపన



**హుజూరాబాద్, జనవరి 30 (జనంసాక్షి)** కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ అలంపై తాను చేసిన వ్యాఖ్యలకు క్షమాపన చెప్తున్న ట్లు బీఆర్ఎ స్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తెలిపారు. తాను ఉద్దేశ పూర్వకంగా అన్న మాటలు కాదని వివరణ ఇచ్చారు. శుక్రవా రం సాయంత్రం సోషల్ మీడియా వేదికగా ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి వీడియో విడుదల చేశారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రోత్భలంతో నాపై, నా కుటుంబంపై రాజకీయ కక్షకు తెగబడ్డారు. పోలీ సులు, అధికారులు అంటే నాకు ఎంతో గౌరవం అన్నారు. కానీ కొందరు మేము సమ్మక్క జాతరకు వెళ్తున్న క్రమంలో అడ్డుకొని తీవ్ర ఒత్తడికి గురి చేశారని అన్నారు. ఆ ఆవేశంలో తెలియకుండా నోరు జారని, అంతే తప్ప ఉద్దేశపూర్వకంగా అన్న మాటలు కావని అన్నారు. నా మాటలతో ఎవరికైనా మనోభావాలు దెబ్బతింటే వారికి నా క్షమాపణలు తెలియజేస్తున్నాన్నారు. ఈ విషయంలో కొందరు పని కట్టుకొని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ఈ వివాదాన్ని ఇంతటితో ముగించాలని అందరిని వేడుకుంటున్నానని వీడియోలో ఎమ్మెల్యే పాడి కౌశికెడ్డి పేర్కొన్నారు.

## జూపాక సమ్మక్క జాతరలో వొడితల ప్రణవ్ మొక్కులు

**హుజూరాబాద్, జనవరి 30 (జనంసాక్షి)** సమ్మక్క–సారలమ్మ జాతర సందర్భంగా శుక్రవారం హుజూరాబాద్ మండలం జూపాక గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ తల్లులకు మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా వొడితల ప్రణవ్కు జాతర కమిటీ చైర్మన్ అపరాధ సాయి, డైరెక్టర్లు సాదరంగా ఆహ్వానం పలికి కోయపూజారులతో ప్రత్యేక పూజలు చేయించారు. వొడితల ప్రణవ్ నిలువెత్తు బంగారం అమ్మవార్లకు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ...హుజూరాబాద్ నియోజకవర్గ ప్రజలందరిపై వనదేవతలైన సమ్మక్క సారలమ్మ తల్లులను దీవెనలు ఉండాలని ఆకాంక్షించారు. జాతర ఏర్పాట్లను సమర్థవంతంగా నిర్వహిస్తున్న జాతర కమిటీ చైర్మన్ అపరాధ సాయి, డైరెక్టర్ల, దేవాదాయశాఖ సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో బొత్తలపల్లి ఉపసర్పంచ్ పంజాల రాజుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## యూనియన్ డైరీ అందజేత



**నిజామాబాద్,జనవరి 30 (జనంసాక్షి):**నిజామాబాద్ టీజీ ఎన్పిడి సిల్ ఎస్ ఈ రాజేశ్వర్ కీ తెలంగాణ రాష్ట్ర పవర్ ఎంప్లాయిస్ యూనియన్ జి–445 (బిఎంఎస్) డైరీలను సభ్యులు శుక్రవారం మర్యాదపూర్వకంగా అందజేశారు.ఈ సందర్భంగా అధ్యక్షులు సంతోష్ నాయక్ మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యల పరిష్కారం, సంక్షేమం మరియు హక్కుల పరిరక్షణకు యూనియన్ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని తెలిపారు.డైరీ అందజేత సందర్భంగా ఎస్ ఈ యూనియన్ సభ్యులతో కార్మికుల సమస్యలపై సానుకూలంగా స్పందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సంతోష్ నాయక్ , జిల్లా సెక్రెటరీ మహేందర్ గౌడ్,రతన్ సింగ్, సబ్బని నవీన్,అశోక్,బాలకృష్ణ,రవి తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరిస్తున్న సర్పంచ్.. సంతోషం వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు

**పెద్ద కొడప్గల్ జనవరి 30 (జనంసాక్షి):** పెద్ద కొడప్గల్ మండలంలోని కాటేపల్లి గ్రామంలో గత కొన్ని సంవత్సరాలుగా గంగపుత్ర భవనం ఎదుట పలు కాలనీలకు వెళ్లే రహదారిపై నుంచి మురికి నీరు ప్రవహించేది. గతంలో అనేకమార్లు ప్రజాప్రతినిధులకు, అధికారులకు తెలిపిన సమస్య పరిష్కారం కాలేదు. ప్రస్తుత సర్పంచ్ మహాదేవి శివకుమార్ పటేల్ స్పందించి శుక్రవారం సమస్య పరిష్కార దిశగా చర్యలు చేపట్టారు. దీంతో ఆ మార్గంలో ప్రయాణించే గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.



# జైతాపూర్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో

## సర్పంచ్ రాజు గౌడ్ ను సన్మానించిన యువకులు



**ఎడపల్లి, జనవరి 30 ( జనంసాక్షి ) :** ఎడపల్లి మండలం జైతాపూర్ గ్రామ సర్పంచ్ నాగుల రాజు గౌడ్ ను శుక్రవారం జైతాపూర్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో యువకులు ఘనంగా సన్మానించారు. గ్రామ సర్పంచ్ నాగుల రాజు గౌడ్ కు జిల్లా సర్పంచుల ఫోరం ప్రధాన కార్యదర్శిగా పదవి వచ్చినందుకు గ్రామంలోని యువకులు సర్పంచును ఘనంగా సన్మానించారు. గ్రామంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆయన వెన్నంటే ఉండి యువకులను నేనున్నానంటూ మనో ధైర్యం చెప్పి స్వచ్ఛంద సేవా కార్యక్రమాలకు అండగా ఉండడం హర్షణీయమన్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ నాగుల రాజు గౌడ్ మాట్లాడు తూ, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, బోధన్ ఎమ్మెల్యే, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి ఆశీర్వాదంతో జైతాపూర్ గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేస్తానని ఆయన స్పష్టం చేశారు. ఇప్పటికే గ్రామస్తుల ఆశీర్వాదంతో సర్పంచుగా గెలవడం జరిగిందని అలాగే మండల సర్పంచుల ఫోరం అధ్యక్షునిగా జిల్లా సర్పంచుల ఫోరం ప్రధాన కార్యదర్శిగా ఎన్నిక కావడంతో తన బాధ్యత ఇంకా పెరిగి ప్రజల కోసం మరింత కృషి చేసే విధంగా పనిచేస్తానని ఆయన అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండడంతో పాటు గ్రామస్తులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల పరిష్కారంకు ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందని ఆయన వివరించారు. ప్రజలు చూపిస్తున్న ఆధారాభిమానాలకు తాను జీవితాంతం రుణపడి ఉంటానని భవిష్యత్తులో సైతం ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తారని జైతాపూర్ సర్పంచ్ నాగుల రాజు గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో జైతాపూర్ స్వచ్ఛంద సంస్థ యువకులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయిలో 'రిఫరిగా' రాణించిన ముల్కనూరు మోడల్ స్కూల్ పిడి రమ్యా యాదవ్

### హర్షం వ్యక్తం చేసిన మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ హర్షిత్ కౌర్



**చిగురుమామిడి జనవరి30 (జనంసాక్షి)** :కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం టిజిఎంఎస్ ముల్కనూర్ కు చెందిన ఫిజికల్ డైరెక్టర్ రమ్య యాదవ్ జాతీయ స్థాయిలో మరో విశేష ఘనతను సొంతం చేసుకున్నారు.రమ్య స్వస్థలం సిద్దిపేట జిల్లా కోహెడ మండల కేంద్రానికి చెందిన నివాసి.హైదరాబాద్లోని గచ్చిబౌలి స్టేడియంలో జనవరి 27నుంచి 30వరకు నిర్వహించిన 72వ సీనియర్ నేషనల్ చాంపియన్షిప్ కు ఆమె రిఫరీగా ఎంపికయ్యారు.ఈ ప్రతిష్టాత్మక జాతీయ పోటీలకు రిఫరీగా ఎంపిక కావడం రమ్య గారి క్రీడా పరిజ్ఞానం,అనుభవం,నిబద్ధతకు నిదర్శనమని క్రీడా వర్గాలు కొనియాడుతున్నాయి.గత కొన్నేళ్లుగా కబడ్డీ రంగంలో ఆటగాళ్లకు శిక్షణ ఇవ్వడమే కాకుండా రిఫరీగా కూడా రాష్ట్ర,జాతీయ స్థాయిల్లో తన ప్రతిభను చాటుకుంటూ వస్తున్నారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ హర్జిత్ కౌర్ మాట్లాడుతూ రమ్య యాదవ్ జాతీయ స్థాయిలో రిఫరీగా ఎంపిక కావడం పట్ల మా పాఠశాలకు గర్వకారణమనిఆమె కృషి క్రమశిక్షణ విద్యార్థులకు స్ఫూర్తిగా నిలుస్తాయి.భవిష్యత్తులో మరిన్ని ఉన్నత స్థాయిలను ఆమె అధిరోహించాలని ఆకాంక్షిసు_్తన్నామని తెలిపారు.టీజీఎంఎస్ ముల్కనూరు యాజమాన్యం, అధ్యాపక బృందం, విద్యార్థులు రమ్య యాదవ్ను హృదయపూర్వకంగా అభినందిస్తూ ఈ విజయం పాఠశాల క్రీడా రంగానికి మరింత గుర్తింపును తీసుకువస్తుందని తెలిపారు.

## మంథని మున్సిపల్ పోరు ..158 నామినేషన్లు దాఖలు



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా మంథని మున్సిపల్ ఎన్నికల్లో భారీగా నామినేషన్లు దాఖలు అయ్యాయి. మొత్తం 13 వార్డుల గాను 158 నామినేషన్లు దాఖలయ్యాయి. శుక్రవారం చివరి రోజు ఒక్కరోజే 92 నామినేషన్లు దాఖలు అయ్యాయి. నామినేషన్ల పరిశీలన, విత్ డ్రా ల అనంతరం ఎంతమంది బరిలో ఉంటారో తేలనుంది.



## ఎన్నికల వేల మున్సిపల్ ఆదాయం రూ 6,25 వేలు

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి జనవరి 30 (జనంసాక్షి)**
మున్సిపల్ ఎన్నికలు జరుగుతున్న క్రమంలో వేములవాడ మున్సిపాలిటీలో పోటీ చేస్తున్న అభ్యర్థుల ద్వారా ఇంటి పన్ను ద్వారా రూ 3,83,168 రాగా, నోడ్యూస్ సర్టిఫికెట్ల ద్వారా రూ 2,42,000 రాగా,మొత్తం రూ 6,25,168 ఆదాయం సమాకూరినట్లు కమిషనర్ సంపత్ కుమార్ తెలిపారు.

## భూషణరావుపేట టీ జి బి బ్యాంకు అవగాహన సదస్సు



**కథలాపూర్, జనవరి 30(జనం సాక్షి)**
కథలాపూర్ మండల్ భూషణ్రావుపేట్ గ్రామంలో టీ జీ బీ భూషణరావుపేట బ్యాంకు వారి ఆధ్వర్యంలో కళాకారులచే బ్యాంకింగ్ అవగాహన సదస్సు ఏర్పరచడం జరిగింది.
ఇందులో భాగంగా బ్యాంకు కల్పిస్తున్న సదుపాయాల పైన మరియు బీమాలు అలాగే పొదుపు వ్యవసాయ లోన్ మరియు ఆర్థిక మోసాలు పట్ల ప్రజలు అప్రపత్తంగా ఉండాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ ఎం.శ్రీనివాస్ ప్రసాద్, పీజీబీ క్యాషియర్ జి.శ్రీనివాస్, మరియు భూషణరావుపేట సర్పంచ్ మహేందర్ రెడ్డి, ఉప సర్పంచ్ గంగ పోషయ్య, సి ఎఫ్ ఎల్ కౌన్సిలర్ కృష్ణవేణి గ్రామ రైతులు యువకులు పాల్గొనడం జరిగింది.

## ఇల్లు దగ్ధం



**చొప్పదండి, జనవరి 30 (జనం సాక్షి ):** చొప్పదండి పట్టణంలోని పన్నెండో వాడుకు చెందిన బొడిగె వెంకన్నకు చెందిన ఇల్లు ప్రమాదవశాత్తు దగ్ధమైంది ఎస్సై నరేష్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం బొడిగె వెంకన్న పురస్కరించుకొని చొప్పదండిలో జాతరకు కుటుంబ సమేతంగా వెళ్లగా మధ్యాన్నం 12 గంటల సమయంలో తాళం వేసిఉన్న ఇంటి లోపల మంటలు అంటుకొని ఇల్లంతా వ్యాపించాయి.చుట్టుపక్కల వారు వచ్చి అతనికి సమాచారం తెలియడంతో మంటలు ఆర్పే ప్రయత్నం చేశారు.స్థానిక పోలీసులు, కరీంనగర్ నుండి అగ్నిమాపక వాహనం పిలిపించి తర్వాత మంటలు పూర్తిగా అర్పించారు.బాధితుడు వెంకన్న పిర్యాదు మేరకు కేస్ నమోదు చేసుకున్నట్లు తెలిపారు 5 లక్షల వరకు ఆర్థిక నష్టం జరిగినట్లు అంచనా వేశామని ఎస్ఐ పేర్కొన్నారు.

### రెండు లక్షల ఆర్థిక సహాయం

పట్టణం లోని 12వ వార్డు పరిధిలో అగ్ని ప్రమాదంతో ఇల్లు పూర్తిగా దగ్ధం అవడం తో స్థానిక నాయకుడు మాజీ పట్టణ అధ్యక్షుడు బత్తిని ప్రశాంత్ కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కి సమాచారం చేరవేశారు. బాధిత కుటుంబ సభ్యులతో బండి సంజయ్ ఫోన్ లో మాట్లాడి 2లక్షల ఆర్థిక సహాయం ప్రకటించారు. భవిష్యత్తులో కుటుంబానికి అండగా ఉంటానని భరోసా కల్పించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ, పట్టణ అధ్యక్షుడు చిల్ల శ్రవణ్,చల్ల అనుష్,సంబోజి సాయి, తడూరి రామ కృష్ణ లు ఉన్నారు.

## నాలుగు లేబర్ కోడుల రద్దుకై జరిగే ఫిబ్రవరి 12 దేశవ్యాప్త సమ్మె ను విజయవంతం చేయండి

### సింగరేణి యాజమాన్యానికి సమ్మె నోటీసు అందించిన ఎస్సిసిడబ్ల్యూయు ఐఎఫ్టియు



**రామగిరి జనంసాక్షి**
ఫిబ్రవరి 12 దేశవ్యాప్త సమ్మె విజయవంతం కై నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఐఎఫ్టియు ఆధ్వర్యంలో అద్రియాల జి ఎం కే నాగేశ్వరరావు గారికి సమ్మె నోటీసులు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ సి సి డబ్ల్యూ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ వెంకన్న (ఐ ఎఫ్ టీ యు) మాట్లాడుతూ ...కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడులను ఏప్రిల్ నుండి అమలు చేయబోతున్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా జరిగే ఈ సమ్మెలో అన్ని రంగాల కార్మికులు భాగస్వాములు కావాలని పిలుపు నిచ్చారు. ఎన్డీఏ హయంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక చట్టాలు మార్చవద్దని కేంద్ర కార్మిక సంఘాలు ఎంత హితవు పలికిన పేడదోవన పెట్టారన్నారు. బీహార్ ఎన్నికల తర్వాత మరింత వేగం పెంచిందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మిక వర్గంలో ఎంత వ్యతిరేకత వచ్చినప్పటికీ, తమ విధానాలు అమలు చేయడం బిజెపి లక్ష్యంగా పెట్టుకుందన్నారు. సంఘటిత, అసంఘీత కార్మికులు వీధుల్లోకి వచ్చి బలమైన కార్మిక ఉద్యమాలు నిర్మించాలన్నారు. లేదంటే బిజెపి ప్రభుత్వం మరింత కార్మిక వ్యతిరేక విధానాలకు పాల్పడుతుందన్నారు. ఈ సమ్మెను విఫలం చేసి ప్రయత్నం చేస్తుందని చెప్పారు. పోరాడి సాధించిన 8 గంటలను 10 గంటలు చేయడాన్ని వారు తీవ్రంగా ఖండించారు. ఫిబ్రవరి 12 సమ్మెకు రాష్ట్రంలో ప్రధానంగా సంఘటిత, అసంఘటిత రంగాల కార్మికులు ముందుండి పోరాడితే తప్ప ఈ సమ్మె విజయవంతం కాదని కార్మికులందరూ ఫిబ్రవరి 12న జరిగే సమ్మెలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ సి సి డబ్ల్యూ యు నాయకులు నాగరాజు, రాకేష్, రవీందర్, శివ, రాజు, శ్రీకాంత్ దితరులు పాల్గొన్నారు.

## బోధన్ మున్సిపాలిటీలో పోటాపోటీగా నామినేషన్లు

### రాత్రి వరకు కొనసాగిన నామినేషన్ల స్వీకరణ

### సుమారు 345 వరకు నామినేషన్లు









**బోధన్, జనవరి 30 ( జనంసాక్షి ) :**
బోధన్ మున్సిపల్ పరిధిలో 38 వార్డులకు సంబంధించి జరిగిన నామినేషన్ల ప్రక్రియలో భాగంగా నిర్వహించిన స్వీకరణ శుక్రవారంతో ముగిసింది. ఈ మేరకు అభ్యర్థులు అధికారుల ఆదేశాల మేరకు ఐదు గంటల సమయానికి ముందే నామినేషన్ కేంద్రానికి చేరుకోగా అధికారులు అభ్యర్థుల పత్రాలను పరిశీలించేందుకు రాత్రి వరకు పని చేయాల్సి వచ్చింది. ఈ మేరకు సుమారు 345 వరకు నామినేషన్లు వచ్చినట్లు సమాచారం. బోధన్ మున్సిపాలిటీ పరిధిలో అధికార కాంగ్రెస్, బిజెపి, బీఆర్ఎస్, ఎంఐఎం, బీఎస్పీ, ఆమ్ ఆద్మీతో పాటు కవిత స్థాపించిన జాగృతి పార్టీ సైతం ఈసారి మున్సిపల్ ఎన్నికలలో బరిలో నిలబడనుంది. ఇందుకు కొన్ని వార్డులలో అభ్యర్థులు జాగృతి అభ్యర్థులుగా నామినేషన్లను దాఖలు చేయడం జరిగింది. ఈ మేరకు బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహాతో, మున్సిపల్ కమిషనర్ జాదవ్ కృష్ణ, ఏసీపీ శ్రీనివాస్, మున్సిపల్ డిఈ యోగేష్, పట్టణ సీఐ వెంకటనారాయణ, రుద్రూరు సిఐ కృష్ణ లు పర్యవేక్షించారు.

## యాభై సంవత్సరాల చరిత్ర గల మినీ మేడారం సమ్మక్క-సరళమ్మ జాతర

### కుటుంబ సభ్యులతో కలిసి మొక్కలు చెల్లించుకున్న యప్ టీవీ అధినేతపాడి ఉదయ్ నందన్ రెడ్డి



**వీణవంక జనవరి 30 (జనంసాక్షి)**
వీణవంక మండల కేంద్రంలో 50 సంవత్సరాల పైగా చరిత్ర కలిగిన,మినీ మేడారంగా పేరుగాంచిన సమ్మక్క?సరళమ్మ మహా జాతరలో దర్శించుకున్నారు.జాతర సందర్భంగా వనదేవతలైన సమ్మక్క,సరళమ్మలను భక్తి శ్రద్ధలతో దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం వారు మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు, మండల ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని,రైతాంగం, యువత,మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని ఆయన ఆకాంక్షించారు.ఈ జాతర ప్రాంతీయ సంస్కృతి,గిరిజన సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని,తరతరాలుగా ప్రజల విశ్వాసానికి కేంద్రంగా కొనసాగుతోందని పాడి ఉదయ్ నందన్ రెడ్డి పేర్కొన్నారు.వీణవంక సమ్మక్క?సరళమ్మ జాతరకు రోజు రోజుకీ భక్తుల సంఖ్య పెరుగుతుండటం ఈ జాతర ప్రాధాన్యతను చాటుతోందన్నారు. భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చారు.జాతరకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరు పేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. వారి వెంట కుటుంబ సభ్యులు జాతర నిర్వహణ ధర్మకర్తలు పాడి రామకృష్ణారెడ్డి,పాడి రాజిరెడ్డి,పాడి బ్రహ్మానందరెడ్డి,పాడి కళ్యాణ్ రెడ్డి, పాడి సుధాకర్ రెడ్డి,త్రిగుణ సేన రెడ్డి,కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

## సీపీ గౌస్ ఆలంపై కౌశిక్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలు దురదృష్టకరం

### మైనారిటీ నేత ఫయాజ్



**యైటింక్లయిన్ కాలనీ జనవరి 30 (జనంసాక్షి) :**
సీపీ గౌస్ ఆలంపై కౌశిక్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలు దురదృష్టకరం మైనారిటీ నేత మహమ్మద్ ఫయాజ్ అన్నారు. ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలంని ఉద్దేశించి చేసిన అహంకారపూరిత వ్యాఖ్యలను మైనారిటీ నేత తీవ్రంగా ఖండించారు. విధి నిర్వహణలో నిష్పక్షపాతంగా వ్యవహరించే అధికారులను రాజకీయాల్లోకి లాగడం, వారిని వ్యక్తిగతంగా దూషించడం సరైన పద్ధతి కాదని ఆయన పేర్కొన్నారు. గౌస్ ఆలం ఒక సమర్థవంతమైన అధికారిగా పేరు తెచ్చుకున్నారన్నారు. అటువంటి అధికారిపై కౌశిక్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు మైనారిటీ వర్గాల మనోభావాలను దెబ్బతీసేలా ఉన్నాయన్నారు. చట్టాన్ని గౌరవించాల్సిన ఎమ్మెల్యే పోలీసులను బెదిరించడం, వారిని కించపరచడం ప్రజాస్వామ్యానికి చేటు కలిగిస్తుందని, అధికారులు ఏ పార్టీకో, ఏ వ్యక్తికో కొమ్ముకాయరని, వారు కేవలం రాజ్యాంగానికి లోబడి పనిచేస్తారన్నారు. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఇప్పటికైనా తన భాషను మార్చుకోవాలని, ఒక అధికారి పట్ల అంత అసభ్యకరంగా మాట్లాడినందుకు ఆయన వెంటనే క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. రాజకీయ ప్రయోజనాల కోసం అధికారుల ప్రతిష్టను దిగజార్చే ప్రయత్నం చేస్తే మైనారిటీ వర్గాల తరపున పెద్ద ఎత్తున నిరసనలు చేపడతామని ఆయన హెచ్చరించారు.

# మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలి..

- ❍ బూడిద కాంట్రాక్టు అవతారం ఎత్తిన ఎమ్మెల్యే..
- ❍ కార్పొరేషన్ 60 డివిజన్లలో బిజెపి పోటీ చేస్తోంది..
- ❍ రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు కాసం వెంకటేశ్వర్లు..



**గోదావరిఖని, జనంసాక్షి:**
రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో హిందువుల మనోభావాలను దెబ్బతీసిన కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉందని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు కాసం వెంకటేశ్వర్లు అన్నారు. గోదావరిఖని మార్కండేయ కాలనీలోని బిజెపి కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రామగుండం లోని 60 డివిజన్లో బిజెపి పార్టీ పోటీ చేస్తుందని ఆయన స్పష్టం చేశారు. రామగుండం ఎమ్మెల్యే ఇక్కడ స్వయంగా బూడిద కాంట్రాక్టర్ గా అవతారం ఎత్తాడని ఆయన తీవ్రంగా ఆరోపించారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికలు నిర్వహిస్తుంది కేవలం కేంద్ర ప్రభుత్వం విడుదల చేసే నిధుల కోసమే తప్ప ప్రజల మీద ప్రేమ కాదని ఆయన తీవ్రంగా ఆరోపించారు. గత పాలకవర్గం సర్పంచులకు నిధులు కేటాయించకపోవడంతో గ్రామాలను అభివృద్ధి చేసి అప్పుల పాలైన సర్పంచులు ఆత్మహత్యలకు పాల్పడ్డారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం కాంట్రాకర్లకు దాదాపు 46 వేల కోట్ల బకాయిలు చెల్లించాల్సింది ఉందన్నారు. 25 శాతం కమిషన్లు ఇస్తేనే బిల్లులు చెల్లించాలని కాంగ్రెస్ పార్టీ పెద్దలు నిర్ణయించి, కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించడం లేదని ఆయన ఆరోపించారు. కాగా సర్పంచులు లేక ప్రభుత్వ అధికారుల పరిపాలనలో వీఆర్వో, వీఆర్ఏలు అప్పుల పాలయ్యారని ఆయన తెలిపారు. నాడు సర్పంచులు ఆత్మహత్యలకు పాల్పడితే నేడు కాంట్రాక్టర్లు ఆత్మహత్యలకు పాల్పడి దుస్థితి ఈ ప్రభుత్వం వల్ల వచ్చిందని విమర్శించారు. మున్సిపాలిటీల అభివృద్ధికి స్మార్ట్ సిటీ పేరిట అమృత పథకం కింద కేంద్ర ప్రభుత్వం నిధులను మంజూరు చేసిందని ఆయన గుర్తు చేశారు. గ్రామ పంచాయతీలకు కేంద్ర ప్రభుత్వం ఫైనాన్స్ కమిషన్ ద్వారా దాదాపు రూ.2500 కోట్ల రూపాయలను మంజూరు చేసిందన్నారు. ఈ ప్రాంతంలో కాంగ్రెస్ ప్రభుత్వం 46 గుడులను కూల్చివేసి హిందువుల మనోభాలను దెబ్బతీసిందని ఆయన గుర్తు చేశారు. బిజెపి పార్టీ అభ్యర్థులను గెలిచినట్లయితే రామగుండం ప్రాంతం అభివృద్ధి చెందుతుందని ఆయన తెలిపారు.

## ప్రజాసేవకే నా జీవితం అంకితం

### ❍18వ డివిజన్‌లో దేవనపల్లి చక్రపాణి నామినేషన్



**యైటింక్లయిన్ కాలనీ జనవరి 30 (జనంసాక్షి) :**
రామగుండం నగర పాలక సంస్థ 18వ డివిజన్ హనుమాన్‌నగర్ కాంగ్రెస్ అభ్యర్థిగా దేవనపల్లి చక్రపాణి రిటర్నింగ్ అధికారకి తన నామినేషన్ అందజేసి మాట్లాడారు. శుక్రవారం ఆయన హనుమాన్ ఆలయం నుండి భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 18వ డివిజన్‌ల ప్రజల కోసం ప్రజాసేవకే నా జీవితాన్ని అంకితం చేస్తాన్నారు. అలాగే ఇప్పటికే ఎన్నో సామాజిక సేవలు అందించడం జరిగిందన్నారు. రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్‌మక్కాన్ సింగ్ ఆదేశాల మేరకు డివిజన్‌లో నెలకొన్న సమస్యలను ఎప్పటికప్పుడు తీసుకెళ్లి పరిష్కరించేలా కృషి చేస్తానని, తనను డివిజన్ ప్రజలు చేతి గుర్తుపై ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు.

### తురకల మద్దికుంట పెద్దగుట్ట సమ్మక్క సారలమ్మ జాతర ఘనంగా నిర్వహించిన జాతర కమిటీ నిర్వాహకులు

**పెద్దపల్లి,జనవరి 30(జనంసాక్షి) :**
పెద్దపల్లి మండలం తుర్కల మద్దికుంట పెద్దగుట్ట సమ్మక్క సారలమ్మ జాతర లో గద్దెలపై కొలువుదీరిన అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించిన పెద్దపల్లి మండలం కనుగర్తి సర్పంచ్ పెదెల్లి శ్రీదేవి-శంకరయ్య, తురకల మద్దికుంట సర్పంచ్ గోగు రాజయ్య యాదవ్, వారి తోపాటు అల్లూరి సర్పంచ్లు ఉప సర్పంచ్ లు పాల్గొని పూజలు నిర్వహించారు.జాతర ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సహకరించిన పెద్దపల్లి డిసిపి రామ్ రెడ్డి, ఏసిపి జి కృష్ణ ,సిఐ ప్రవీణ్ కుమార్,రూరల్ ఎస్సై బి మల్లేశంకు ,జాతర కమిటీ చైర్మన్ ముత్యాల తిరుపతి,నిర్వాహకులు గ్రామ సర్పంచ్ గోవు రాజయ్య యాదవ్,గ్రామ ప్రజలు, ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.





### 11వ వార్డులో లంక సుమంగళ శంకర్ నామినేషన్ దాఖలు

**సుల్తానాబాద్,జనవరి 30(జనంసాక్షి) :**
మున్సిపల్ పరిధిలోని 11వ వార్డులో శుక్రవారం బిజెపి కౌన్సిలర్ అభ్యర్థిగా లంక సుమంగళ శంకర్ నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా లంక సమంగళ శంకర్ మాట్లాడుతూ 11వ వార్డు ప్రజలు ఆశీర్వదించి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి భారి మెజార్టీతో గెలిపించాలని కోరారు. 11వ వార్డులో అన్ని సౌకర్యాలు కల్పిస్తానని ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేస్తానని లంక సుమంగళ శంకర్ స్పష్టం చేశారు.

### ఒకటో వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి స్వరూప శేఖర్ భారి ర్యాలీ - నామినేషన్ దాఖలు

**సుల్తానాబాద్,జనవరి 30(జనంసాక్షి) :**
ఒకటో వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి ఈర్ల స్వరూప శేఖర్ శుక్రవారం భారీ ర్యాలీ నిర్వహించిన అనంతరం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత దుగ్యాల సంతోష్ రావు తో కలిసి నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా పీర్ల స్వరూప శేఖర్ మాట్లాడుతూ ఒకటో వార్డును పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు సహాయ సహకారాలతో ఇప్పటికే అభివృద్ధి పథంలో నడుస్తుందని, కాంగ్రెస్ పార్టీ ఒకటవ వార్డు అభ్యర్థిగా చేతి గుర్తుపై ఓటు వేసి భారి మెజార్టీతో గెలిపించాలని ఈర్ల స్వరూప శేఖర్ కోరారు.



### 8వ వార్డులో రేవల్లి ఎల్లయ్య నామినేషన్ దాఖలు



**సుల్తానాబాద్,జనవరి 30(జనంసాక్షి) :** నామినేషన్ల చివరి రోజైన శుక్రవారం 8వ వార్డు నుండి ఎస్టి రిజర్వేషన్ అభ్యర్థి రేవల్లి ఎల్లయ్య నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా రేవల్లి ఎల్లయ్య మాట్లాడుతూ 8వ వార్డు ప్రజలు తనను ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలని అన్ని వర్గాల ప్రజలను కోరారు. 8వ వార్డులో ప్రజలకు కనీస సౌకర్యాలు కల్పిస్తానని హామీ ఇచ్చారు.

### లక్కీడ్రా లో స్కూటీ తాళాలు అందజేసిన ఉత్సవ కమిటీ



**సుల్తానాబాద్,జనవరి 30 (జనంసాక్షి) :**
సమ్మక్క సారలమ్మ జాతర సందర్భంగా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన లక్కీ డ్రా లో నారాయణపూర్ గ్రామానికి చెందిన కల్లేపల్లి రాజేందర్ కు స్కూటీ లక్కీ డ్రా లో తగలగా స్కూటీ తాలం చేతులు సర్పంచ్ గుడుగుల సతీష్, ఉప సర్పంచ్ రామారావ్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కల్లేపల్లి దేవేందర్, తో పాటు తదితరులు పాల్గొన్నారు.

### 15వ వార్డులోగాదాసు మంజుల రవీందర్ నామినేషన్ దాఖలు



**సుల్తానాబాద్,జనవరి 30 (జనంసాక్షి) :**
మున్సిపల్ పరిధిలోని 15వ వార్డు నుండి కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిగా గాదాసు మంజుల రవీందర్ నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా గాదాసు మంజుల రవీందర్ మాట్లాడుతూ 15వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఆశీస్సులతో విజయం సాధిస్తామని తమ ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. 15వ వార్డు ప్రజలు ఆశీర్వదించి చేతి గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు.వారి వెంట కాంగ్రెస్ నేత నోముల శ్రీనివాస్ రెడ్డి,ఆవుల శివకృష్ణ తో పాటు తదితరులు పాల్గొన్నారు.